


# కరపత్రం

సంచిక :18

SINCE 2014

శుక్రవారం డిసెంబర్ 26 2025 | సంపుటి : 2 | సంచిక : 82 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## 370 రద్దుతో కాశ్మీర్‌లో

# భారత రాజ్యాంగం అమలు

» గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు

» లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం

» జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ





లక్నో,డిసెంబర్25 :
ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంద్ బెన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు తిండిపెట్టలేని

# స్థితిలో ప్రభుత్వం

### మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

సిద్ధిపేట,డిసెంబర్25 :
అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు.గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ

– నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై ఆరా

హైదరాబాద్,డిసెంబర్25 :
ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. రాధాకిషన్‌రావు, తిరుపతన్న, శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. రెండ్రోజుల క్రితమే ప్రణీత్‌రావు, ప్రభాకర్‌రావును కలిపి విచారించిన అధికారులు.. ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు. ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ ముగియనుండటంతో ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దక్కన్ కిచెన్ యజమాని నందకుమార్‌ను కూడా సిట్ విచారించింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నందకుమార్ గతంలో అరెస్టయ్యారు. ఫోన్‌ట్యాపింగ్ కారణంగా ఎమ్మెల్యేల కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. దీంతో నందకుమార్ వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసింది.

2లో

## న్యూ ఇయర్ వేడుకలు..

### హైదరాబాద్‌లో ప్రత్యేక తనిఖీలు



హైదరాబాద్:
నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు డిసెంబర్ 31 వరకు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. తొలి రోజే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 304 మంది పట్టుబడ్డారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక
- హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు
- విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు
- పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు

2లో..





## వేలకోట్లు సంపాదనలో

# ఓ ఇద్దరు మంత్రులు

» ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు

» కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన

» దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం

» సిఎంగా రేవంత్ భాష పద్ధతిగా లేదు

» కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

02

హైదరాబాద్,డిసెంబర్25 :
రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు.



## ఉమ్మడి ఎపిలో

# దోపిడీ పునరావృతం

» జలదోపిడీ జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం

» మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి విమర్శలు

సూర్యాపేట,డిసెంబర్25 :
సమైక్యాంధ్రలో మాదిరిగానే జల దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంటకండ్ల జరగదీశ్ రెడ్డి విమర్శించారు.

2లో



## పరిపాలనా దక్షత..

# ఉన్నత విలువలు

- అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత
- 101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్25 :
దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.

2లో

## రూ.10 నోట్ల

### కనుమరుగుకు కారణం ఇదే..!



సామాన్య ప్రజల దైనందిక అవసరాలలో చిల్లర నోట్లకు ఉన్న ప్రాధాన్యత తెలియనిది కాదు. అలాగే విద్యార్థుల అవసరాలకు, చిన్న చిన్న ఒప్పందాల లావాదేవీలలో ఉపయోగించే 10 రూపాయల స్టాంప్ పేపర్ల పాత్ర ప్రాధాన్యమైంది. ఉదయం పాల నుంచి మార్కెట్లో కూరగాయలు, నిత్యావసరాల కొనుగోళ్లలో పది రూపాయల నోట్ల ప్రాధాన్యత మామూలుది కాదు. అయితే కొన్నేళ్లుగా రూ.10 నోట్లు కనుమరుగవుతున్నాయి.

## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

- మావోయిస్ట్ కీలక నేత గణెళిశ్ హతం
- మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి

భువనేశ్వర్,డిసెంబర్25 :
ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెళిశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.



2లో..

# వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

మొదటిపేజీ తరువాయి

అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముడుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పరిపాలనా దక్షత.. ఉన్నత విలువలు

మొదటిపేజీ తరువాయి

అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పులెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెలిష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం. ఈాక హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

# రూ.10 నోట్ల కనుమరుగుకు కారణం ఇదే..!

మొదటిపేజీ తరువాయి

నోట్లకు బదులు విడుదల చేసిన రూ.10 నాణేలు చెల్లుబాటు కావని పలు వదంతులు రావడంతో వాటి చెలామణిలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రూ.10 నాణెం తయారీ కంటే 10 నోట్ల ముద్రణ తక్కువ ఖర్చవుతున్నా వాటి జీవిత కాలం తక్కువగా ఉండటంతో నోట్ల ముద్రణను ఆర్‌బీఐ నిలిపివేసినట్లు తెలుస్తోంది. వేయి రూ.10 నోట్లు ముద్రించడానికి ఆర్‌బీఐకి 966(ప్రతీ నోటుకు 1.01 రూ) రూపాయలు ఖర్చవుతుండగా. 10 నాణెం తయారీకి 5.54 రూపాయలు ఖర్చు అవుతున్నట్లు సమాచారం. నోట్ల ముద్రణ తక్కువ ఖర్చుతో కూడుకున్నదే అయినా వాటి జీవితకాలం కూడా తక్కువగానే ఉంటున్నది. 10 రూపాయల నోటు ఏడాదిలోపే శిథిలమవుతుండగా నాణాలు మాత్రం జీవితకాలం పాడవకుండా ఉంటాయి.

ఇదే కారణంగా ప్రతి ఏడాది నోట్ల ముద్రణ కంటే నాణాల ముద్రణకే ఆర్‌బీఐ మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. మార్కెట్లో 10 నాణాలపై వస్తున్న వదంతులను ఖండిస్తూ ఆర్‌బీఐ కచ్చితమైన ప్రకటనలు చేసింది. 10 నాణాలను ఎవరైనా నిరాకరిస్తే ఫిర్యాదు చేయవచ్చని సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్లను సామాజిక మాధ్యాల ద్వారా పోస్టర్ల ద్వారా బ్యాంకుల్లో ప్రదర్శించింది. వదంతులకు గురైన పాత రూ.10 నాణాలతో పాటు, గత సంవత్సరం కొత్త రూ.10 నాణాలను ఆర్‌బీఐ విడుదల చేసింది. రూ.10 నోట్ల కొరత కారణంగా ప్రస్తుతం రూ.10 నాణాల పట్ల మార్కెట్లో తిరస్కరణ ఉండటం లేదని పలువురు అంటున్నారు.

**రూ.10 స్టాంప్ పేపర్ల కొరత**

విద్యార్థుల, సామాన్యుల అవసరాలలో ప్రాధాన్యత కలిగిన రూ.10 స్టాంప్ పేపర్లు కూడా కనుమరుగయ్యాయి. కొద్ది కాలం క్రితం వరకు వాహనాల నెలవారీ కిరాయిలు, ఇళ్లు, దుకాణాల కిరాయినామా లావాదేవీలు, చిన్న చిన్న అఫిడవిట్లు పూర్తిగా రూ.10 స్టాంప్ పేపర్ల పైనే జరిగేవి. విద్యార్థుల స్టైఫండ్‌ల రెన్యూవల్స్, ఆదాయ, కుల ధృవీకరణాల పత్రాల కోసం ఈ స్టాంప్ పేపర్లనే వాడే వారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు రూ.10 స్టాంప్ పేపర్లపైనే అందజేసేవారు. కొద్ది కాలంగా స్టాంప్ పేపర్ల సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులు, సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూ.10 స్టాంప్‌లు లభించకపోవడంతో రూ.20, రూ.50, రూ.100 స్టాంప్ పేపర్లను వాడాల్సి వస్తోంది. సాధారణ అవసరాలకు కూడా ఎక్కువ విలువ గల స్టాంప్ పేపర్లను వాడుతుండటంతో వినియోగదారులపై అదనపు భారం పడుతోంది. ఏడాది క్రితమే రూ.10 స్టాంప్ పేపర్ల ముద్రణ కూడా ఆగిపోయిందని అధికారులు అంటున్నారు.

**ఫ్రాంకింగ్ మెషిన్ల ద్వారా..**

స్టాంప్ పేపర్ల కొరతను అధిగమించేందుకు ప్రతి రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫ్రాంకింగ్ మెషిన్లను అందుబాటులోకి తెచ్చినట్లు సబ్ రిజిస్ట్రార్ అధికారులు తెలిపారు. ఈ మెషిన్ల ద్వారా తెల్ల కాగితంపై వినియోగదారులకు ఎంత విలువ స్టాంప్ పేపర్లు అవసరమో ఆ విలువను ముద్రించి ఇస్తున్నామని వారు అంటున్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు.. హైదరాబాద్‌లో ప్రత్యేక తనిఖీలు

మొదటిపేజీ తరువాయి

మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**మేడిపల్లిలో గంజాయి పెడ్లర్స్ అరెస్ట్**

మేడిపల్లి పోలీసులతో కలిసి ఈగల్ టీమ్ సిబ్బంది మేడిపల్లిలో గంజాయి పెడ్లర్స్‌పై దాడులు నిర్వహించారు. పృథ్విరాజ్, రాహుల్, అక్రం, షఫీలను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పృథ్విరాజ్ హైదరాబాద్ చెంగిచర్ల వాసిగా గుర్తించారు. కొవిడ్ తర్వాత ఉపాధి కోల్పోయిన ఇతను ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు.

# విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

అయినా మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

# జగన్ జన్మదిన వేడుకల్లో అత్యుత్సాహం

జగన్ పుట్టిన రోజు వేడుకలలో అత్యుత్సాహం ప్రదర్శించిన వైసీపీ కార్యకర్తలు చిక్కుల్లో పడుతున్నారు. జగన్ ప్లెక్సీలకు పొట్టేళ్లను బలి ఇచ్చి, రక్తాభిషేకం చేసినవారిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. అరెస్టులు కొనసాగుతున్నాయి. వేట కొడవళ్లు పట్టుకుని నృత్యాలు చేయడం, మూగ జీవాలను బలి ఇవ్వడం, 'రప్పా.. రప్పా..' అని రెచ్చగొట్టే ప్లెక్సీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడినవారిని పోలీసులు వెతికి పట్టుకుంటున్నారు. మూడో రోజు బుధవారం ధర్మవరం పట్టణంలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ఆరుగురిని అరెస్టు చేసి, కదిరి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం బెయిల్‌పై వదిలిపెట్టారు. ధర్మవరం మండలం రేగాటిపల్లిలో జగన్ పుట్టిన రోజున తమను భయభ్రాంతులకు గురిచేశారని గ్రామస్థులు రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. సర్పంచ్ సురేష్ రెడ్డి, మరో ఎనిమిది మంది జగన్ ప్లెక్సీల వద్ద జంతు బలి ఇచ్చారని, టపాసులు పేల్చి, రప్పారప్పా నరుకుతాం అంటూ కొడవళ్లు చూపించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని, కృష్ణ గోదావరి నీళ్లు దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ లక్ష మందితో సభపెడితే కృష్ణ జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. కృష్ణా నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నడని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిండని చెప్పారు.90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డిలకు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసిండ్రని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, ఎవరిపై విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు.మోడీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తోలు తీస్తా అన్నారని, స్ట్రీట్ ఫెలోస్ గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అధ్వాన్నమని విమర్శించారు. రేవంత్‌ది ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బండరాళ్లు కట్టి మున్సిపల్ చెత్త పారేసినట్లు మూసిలో పడవేస్తరని అన్నారు. కేసీఆర్‌కు సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు.నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ సైనికులు అద్భుతమైన పోరాటంతో గెలుపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని బూతులు మాట్లాడుతున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రాము' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డీ కేసీఆర్ ముందు నీ కుప్పి గంతులు మానుకో అని హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

మొదటిపేజీ తరువాయి

క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు వైభవంగా సాగాయి. విజయవాడ గుణదల మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జిల్లాలో శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చ్‌లలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చ్‌లలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతేకొస్తు చర్చ్‌లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అయ్యప్ప గుట్ట శివాలయానికి విరాళం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
రూ.3 కోట్ల వ్యయంతో అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి.
అయ్యప్ప దీక్షాపరులు, అయ్యప్ప దేవాలయ ప్రచార కార్యదర్శి శ్రీ చలిగంటి వినోద్ కుమార్ పావని దంపతులు వారి తల్లిదండ్రులు శ్రీమతి చలిగంటి రత్న-స్వర్గీయ వెంకటి జ్ఞాపకార్థం రూ. 5,11,116/- లు విరాళం ప్రకటించి, 10 వేలు నగదు అందజేశారు.

» దాతకు ప్రశంసలు తెలియజేసిన కమిటీ

శివాలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న దాతకు పరమేశ్వరుని కృప కలగాలని ఆలయ కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మరియు కార్యవర్గం ఆశీర్వాదాలు అందజేశారు.

# వాజ్‌పేయి జయంతి వేడుకలు

## మెట్‌పల్లి బిజెపి ఘన నివాళి



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
వాజ్‌పేయి 101వ జయంతి: మెట్‌పల్లిలో బీజేపీ ఘన నివాళి గురువారం, మెట్‌పల్లి పట్టణంలో భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి గారి 101వ జయంతిని పురస్కరించుకొని, మెట్‌పల్లి బీజేపీ పట్టణ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, వాజ్‌పేయి మూడుసార్లు ప్రధానమంత్రిగా పనిచేసి, తన హయాంలో దేశాభివృద్ధి, భద్రతను సమతుల్యం చేస్తూ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

# అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

## » కథలాపూర్ బిజెపి ఘన నివాళి



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
కథలాపూర్ మండల కేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాజపేయి దేశానికి, బీజేపీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్యాల మారుతి, వెంకటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విశ్వనాథ్ చెస్ అకాడమీ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 25**
జ్యోతి నగర్, భగత్ నగర్ లోని విశ్వనాథ్ అకాడమీ లలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ , సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీడా చిన్నారుల మధ్య ఈ వేడుకలు ఏర్పాటు చేశామని అనంతరం కట్ చేసి మాట్లాడుతూ క్రీస్తు ఈ లోకంలో ప్రేమ కరుణ ,జాలి ,దయ శాంతం ,సహనం ,వినయం వరకు ఎలా కలిగి ఉండాలో తన జీవితం ద్వారా యావత్ మానవాళికి ఒక సందేశాన్ని అందించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో క్రీడా చిన్నారులు ముందుకెళితే విజయం తధ్యమని వివరించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడా చిన్నారులతో పాటుగా వారి తల్లిదండ్రులు కోచ్ కొప్పర్తి శివయ్య పాల్గొన్నారు.

# శాంతి సందేశమిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం శాత్రాజ్ పల్లి గ్రామంలో వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు భూమిపై అవతరించిన రోజును క్రిస్మస్ దినంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డిని గుడిసె సదానందం దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 1,2వ వార్డు అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్, ఐత వెంకటేశం, రాజిరెడ్డి ,సాయి, బాబు, వెంకటేష్,ప్రకాష్,శ్రీకాంత్, అక్షయ్,అభిలాష్ పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
కోరుట్ల పట్టణం లోని రామ్ నగర్ లో అటల్ జి శత జయంతి కార్యక్రమంలో భాగంగ అటల్ జీ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి చాకలి ఐలమ్మ చౌక్ వద్ద వాజ్ పాయ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి కోరుట్ల బిజెపి జన్మదిన వేడుకలు జరిపారు.
ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకుడు ఏలేటి నరేందర్ రెడ్డి గారు వాజ్ పాయ్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు.
ఆయన 101 వ జయంతి సందర్భంగా అటల్ జీ జన్మదిన వేడుకలు జరిపిన కోరుట్లలో వాజ్ పాయ్ గారి కోరుట్ల పట్టణంలో ఉండడం మన అదృష్టం అని కోరుట్ల పట్టణ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

**– అలాగే మన నిజామాబాద్ పార్లమెంటు ప్రతి నియోజకవర్గంలో భారతరత్న అటల్ బిహారి పాయ్ యొక్క విగ్రహాల ను స్థాపించాలని పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ తో మాట్లాడి విగ్రహావిష్కరణలకు ఎలాగైనా పూర్తి మద్దతు ఉండేలా ఒప్పిస్తామని అన్నారు**

బిజెపి రాష్ట్ర నాయకుడు ఏలేటి నరేందర్ రెడ్డి గారు జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ గారు అటల్





అభయాన్ కన్వీనర్ తిరుమల వాసు గారు యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొణికెల నవీన్ గారు మాట్లాడుతూ భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి భారత దేశ అత్యుత్తమ ప్రధాన మంత్రులు ఒకరిగా అటల్ బిహారీ వాజ్ పాయ్ కి గుర్తింపు ఉందని, అటల్ జీ దేశానికి మూడుసార్లు ప్రధానిగా ఎంపికయ్యారని అన్నారు.
భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన వాజ్ పేయి గారికి ప్రత్యేక గుర్తింపు ఉందని, దేశ అత్యుత్తమ ప్రధానులలో అటల్ జీ ఒకరని కొనియాడారు.
అటల్ జీ ఆయన ఐదు దశాబ్దాల పాటు పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారని, వాజ్ పాయ్ 9 సార్లు లోక్ సభ సభ్యుడిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారని, ప్రతిపక్ష నేతగా, కేంద్రమంత్రిగా, పార్లమెంటులోని వివిధ స్టాండింగ్ కమిటీల చైర్మన్ గా పనిచేసిన ఆయన మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా సేవలు అందించారని కొనియాడారు.
**ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.**
ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్, సీనియర్ నాయకులు తునికి భాస్కర్, సుదవేణి మహేష్,చిరుమల్ల ధనుంజయ్, గిన్నెల శ్రీకాంత్, పోటుగంటి శ్రీనివాస్, రాధారపు సత్యనారాయణ, గుద్దేటి రాజేందర్, ఉరుమళ్ళ బ్రహ్మం, చిట్యాల రాజేందర్, ఉపాధ్యక్షులు మేకల గణేష్, మైదం సత్యనారాయణ, గొనె రాజారామ్, వల్లోజీ నగేష్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు కలల సాయి చంద్, దమ్మ సంతోష్, మరిపెల్లి నవీన్, రాగంశెట్టి సాయి, ఎడమనపెల్లి సాయి కృష్ణ, ప్రేమ్ సాగర్, రాహుల్, హనుమంతు మరియు తదితర బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిరిశేట్టి మల్లేష్ కు న్యాయం జరిగేదాక పోరాటం ఆగదు

**– నియంతృత్వ దుర్మార్గ పాలనను సభ్య సమాజం ఖండించాలి... బాధితులకు అండగా నిలువాలి**
**– రామగుండం మాజీ శాసనసభ్యులు, జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**

**జాతీయ భూమి ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 25:**
అక్రమంగా కుల్చవేసిన సిరిశేట్టి మల్లేశంకు న్యాయం జరిగేదాక పోరాటం ఆగదని రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న నియంతృత్వ దుర్మార్గ పాలన సభ్య సమాజం ఖండించాలి... బాధితులకు అండగా నిలువాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మల్లేష్ చేపడుతున్న దీక్షకు అఖిలపక్ష జే.ఎ.సి నాయకులు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ
గత రెండు సంవత్సరాల కాలంగా సుందరీకరణ అభివృద్ధి సాకుతో
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేతల పర్వం కోనసాగుతుందన్నారు. అభివృద్ధి పేరిట



దుకాణాలు కుల్చుతూ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా సామాన్యుల జీవితాలతో రోడ్డున పడేసారన్నారు. గత 5 రోజులగా దీక్ష చేస్తున్న ఇక్కడి ఎమ్మెల్యే గాని సింగరేణి అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం సరైందికాదన్నారు. ఉద్యమాల పురిటగడ్డ గోదావరిఖనిలో కార్మిక సంఘలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను కలుపుకోని జే.ఎ.సిగా ఎర్పాడి మల్లేష్ కుటుంబానికి అండగా నిలిచామన్నారు. గతంలో గాంధీనగర్, ఎన్టీపీసి
లక్ష్మీ నగర్ ఓల్డ్ ఆశోక్ టాకీస్ స్దానిక చౌరస్తాలో కుల్చిన దుకణాలకు నష్టపరిహారం చెల్లించాలని, తిరిగి దుకణాలు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటం మల్లేష్ కుటుంబానికి ఈ ప్రాంతంలోని మానవతవాదులంతా స్పందించి అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష జే.ఎ.సి నాయకులు మూల



విజయ రెడ్డి, పర్లపల్లి రవి, గోపు అయులయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, సీఐటీయూ రాజి రెడ్డి హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకులు తోట వేణు, బీ.జే.పి పార్టీ మేరుగు హన్మంత్ గౌడ్, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, న్యూ ఇండియా పార్టీ నాయకులు జే.వి.రాజు, వేముల అశోక్, ఐఎఫ్టియు నాయకులు కృష్ణ, తెలంగాణ జాగృతి నాయకులు నిట్టూరి రాజుతో పాటు కల్వచర్ల కృష్ణ వేణి, కౌశిక లత, గాధం విజయ, జనగామ కవిత సరోజినీ, బాదె అంజలి, మేడి సదానందం, బుర్రి వెంకటేష్, జిట్టవేని ప్రశాంత్, కుమార్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామక్రిష్ణ, గుంపుల లక్ష్మి, కనకలక్ష్మి, గుర్రం పద్మ, కిరన్ జీ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలపై ఉక్కుపాదం చట్టబద్ధ చర్యలతో సమాధానం ఇచ్చిన

## - మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు

**జాతీయ భూమి ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 25**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గత కొంతకాలంగా పట్టణం, దర్మారం శివారులో ఉన్న అంజనా టౌన్‌షిప్ పై కావాలనే సాగుతున్న అసత్య, అవాస్తవ, ఆధారరహిత ప్రచారాలు పట్టణ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నంగా మారుతున్న నేపథ్యంలో, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు గట్టి, స్పష్టమైన, చట్టబద్ధమైన స్పందనతో ముందుకు వచ్చారు.
మీడియా ముసుగులో కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత స్వార్థాలు, రాజకీయ కక్షలు, భూదందాల ఆశలతో కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ అంజనా టౌన్‌షిప్ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేలా జరుగుతున్న ఈ అసత్య ప్రచారాలను ఇకపై సహించబోమని స్పష్టంగా హెచ్చరించారు.
ఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, అంజనా టౌన్‌షిప్‌కు సంబంధించిన అన్ని అనుమతులు, లేఅవుట్ పత్రాలు, ప్రభుత్వ శాఖల ఆమోదాలు, చట్టబద్ధ రికార్డులు, భూమి హక్కులకు సంబంధించిన ఆధారాలు మీడియా







ముందు ఉంచారు. టౌన్‌షిప్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం, చట్టసమ్మతంగా అభివృద్ధి చేయబడుతోందని, ఎలాంటి అక్రమాలు లేవని ఆధారాలతో సహా వివరించారు.
అదేవిధంగా వాస్తవాలను తెలుసుకోకుండా, ఒక్క పక్షపు సమాచారం ఆధారంగా, కావాలనే తప్పుడు వార్తలు ప్రచురించిన సంబంధిత పత్రికలు టీవీ చానళ్లకు లీగల్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. ప్రజలలో భయాందోళనలు సృష్టించే విధంగా అసత్య వార్తలు ప్రచారం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.
ఇక ఈ మొత్తం అంశంపై జిల్లా కలెక్టర్ కి, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కి (సీపీ) అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అసత్య ప్రచారాల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో గుర్తించి, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.
నిజాయితీగా పనిచేస్తున్న సంస్థలు, వ్యక్తులను దెబ్బతీయాలనే ఉద్దేశంతో జరుగుతున్న ఈ రకమైన ప్రచారాలు సమాజానికి హానికరమని, ప్రజలు వాస్తవాలను గ్రహించి అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్రలను జమ్మికుంట ప్రజలు ఎప్పటికీ సహించరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
చివరగా, నిజాయితీగల జర్నలిజాన్ని గౌరవిస్తామని, కానీ అసత్యాలు, తప్పుడు ఆరోపణలు, బ్లాక్‌మైలింగ్ తరహా ప్రచారాలు చేస్తే మాత్రం చట్టపరమైన పోరాటం తప్పదని తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు స్పష్టమైన సందేశం ఇచ్చారు.
ఈ ఘటన జమ్మికుంట పట్టణంలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది.

# యేసు క్రీస్తు బోధనలు మానవాళికి స్ఫూర్తిదాయకం..

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే యేసు క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా చిట్కుల్ పరిధిలోని బ్యులా, ఎంవీ చర్చిలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు. క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో బ్యూలా చర్చి నిర్వాహకులు ప్రకాష్ రావు, రాజ్యలక్ష్మి, ఎంవీ చర్చి నిర్వాహకులు శ్రీమాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు రవి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాజ్ కుమార్, గౌరి శంకర్, అనిల్, నిర్వాహకులు, క్రైస్తవ నాయకులు,సోదర,సోదరీమణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభం.







**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 25**
కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో కిసాన్ గ్రామీణ వేళాను మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభం చేశారు . ఈ సందర్భంగా దత్తాత్రేయను డప్పు చప్పట్లతో వేల తాళాలతో ఆహ్వానం పలికారు .కిసాన్ గ్రామీణ ప్రారంభం చేయడంతో పాటు అనేక యంత్రాలు సీడ్స్ డైరీ ఆర్గానిక్ స్టోర్స్ ను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రైతులు తమ భూములను భూసార పరిచయం చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వలన అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్త కొత్త ఆవిష్కరణ రైతులు అందుబాటులో తీసుకురావాలని అలాగే అధిక ఉత్పత్తి సాధించే వంగడాలను కూడా రైతులు సాగుబాటు చేసుకోవడం వల్ల అధిక లాభాలు లాభాలు గడిచే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రజలు ఇప్పటికీ కూడా చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని దాని కారణంగానే పట్టణీకరణ నగరికరణ జరుగుతుందని గ్రామ గ్రామాలు కూడా స్వావలమ్మన కేంద్రాలుగా మారాలని అప్పుడే దేశ ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందని తెలిపారు. కిసాన్ జాగరణ అధ్యక్షులు ,కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని అభివృద్ధి పొలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు ఇతర చేతివృత్తుల పైపు మరలకుండా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల వైపు నగరాలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిమానాలకు దారితీస్తుంది అని తెలిపారు. గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక , ముఖ్యంగా రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుకై వారిని చైతన్యపరచుటకై కిసాన్ జాగారం 2022- 23 ఈ సంవత్సరం 25 లో కూడా ఈ కిసాన్ గ్రామీణ మేళాలను వైభవంగా నిర్వహిస్తు, నూతన శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని అలాగే అధిక ఉత్పత్తి చేసే విత్తనాలు నూతన పద్ధతులు ద్వారా అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, అధిక పంటలు పండించుకునేందుకు రైతులు చైతన్యపరిచే లక్ష్యమే కిసాన్ గ్రామీణ మేళా అని తెలిపారు .గ్రామీణ ప్రజల ముఖ్యంగా యువకులు వ్యవసాయం పట్ల ఆసక్తి చూపటం లేదని దానివల్ల వ్యవసాయ రంగము తీవ్రంగా నష్టపోతుందని యువత కూడా వ్యవసాయ రంగం వైపు ఆకస్థితుల ఏవిధంగా జాగ్రత్తపరచడమే ఈ కిసాన్ గ్రామీణ మేళా లక్షణం తెలిపారు .ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు కిసాన్ గ్రామీణ మేళా నిర్వహించడం ఎంతో ఆర్ష నియమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని కూడా లాభదాయకంగా మార్చాలని ప్రయత్నం ఈ కిసాన్ గ్రామీణ మేలని ఇలాంటి గ్రామీణ మేళాలు రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని జరపవలసిన అవసరం ఉందని తెలిపారు. కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ డైరీ 12000 సభ్యత్వంతో ప్రారంభమై ఈరోజు లక్షకు పైగా సభ్యులతో తెలంగాణలోనే అత్యధిక పాలు పాల ఉత్పత్తులు వ్యాపారం చేస్తే సంస్థగా ఎదిగింది అని తెలిపారు. రైతులకు , పశు పోషణను ప్రోత్సహించాలని ఉద్దేశంతో కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహిస్తున్నారని ఇలాంటి మేళాలు ఇంకా ఎన్నో నిర్వహించి మరి రైతులతో పాటుగా చేపల పెంపకం గొర్రెల పెంపకం డైరీ రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రైతు నాయకులు, ఎంపీ ఓ అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు , రైతులు పాల్గొన్నారు. రైతులను జాగ్రత్తగా అనేక రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న వరంగల్ ఎమ్మెల్సీ సారయ్య



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని గురువారం వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయానికి రాగానే ఆలయ ఈఓ ఎల్. రమాదేవి ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# భీమేశ్వర స్వామి సేవలో బీహార్ డీఐజీ

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని బీహార్ రాష్ట్ర డీఐజీ పోరిక సుధీర్ కుమార్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా, ఆలయ పర్యవేక్షకులు నునుగొండ రాజేందర్ డీఐజీకి స్వామి వారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

- అభివృద్ధి పేరుతో కూల్చివేతలు తగదు..
- బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 25:**
గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అక్రమంగా కూల్చివేసిన సిరి శెట్టి మల్లేష్ అన్న కుటుంబానికి అండగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నిలిచారు. ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ అధికారులు సిరి శెట్టి మల్లేష్ జీవనాధారమైన ఇల్లును కూల్చివేయడంతో, మల్లేష్ కుటుంబంతో సహా అదే ప్రదేశంలో టెంట్ వేసుకుని న్యాయపోరాటానికి దిగారు. ఈ పోరాటానికి సంఘీభావంగా గురువారం సంధ్యారాణి అక్కడికి చేరుకొని తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే గారు మల్లేష్ కుటుంబానికి ఆధారమైన ఇల్లును కూల్చివేసి వారిని రోడ్డుమీదికి తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి అంటే నిర్మాణాలు జరగాలి



కానీ కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కాదని అన్నారు. రామగుండం ప్రజల పరిస్థితి కనకపు సింహాసనం మీద శునకాన్ని కూర్చోబెట్టినట్టుగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించినా వారినే రకరకాలుగా వేధిస్తూ శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. రామగుండంలో ప్రజలంతా భయభ్రాంతులకు గురయ్యేలా వారి పాలన సాగుతోందని ఆరోపించారు. మల్లేష్ కు తక్షణమే న్యాయం చేయాలని, కూల్చివేసిన అదే స్థలంలో మళ్లీ షాపు/ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్,
సులువ లక్ష్మీనరయ్య, పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్, కుమ్మరి మల్లేష్, అందే రాజ్ కుమార్, పంగ రవి, అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, గంగరాజు, మీస వికాస్, జక్కుల పద్మ, వంశీ, ఏరుకొండ తిరుపతి, హనుమాన్ల వెంకటేష్, కళ్యాణ్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు కృష్ణారెడ్డి



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట డిసెంబర్ 25**
వెల్దుర్తి, మన తెలంగాణ. మండల కేంద్రమైన మాసాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొందిల లక్ష్మణ్ గౌడ్, గత పది రోజుల క్రితం మృతి చెందాడు. గురువారం లక్ష్మణ్ గౌడ్, దశదినకర్మను కుటుంబ సభ్యులు నిర్వహించగా వారి కుటుంబాన్ని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాసాయిపేట సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి పరామర్శించారు. లక్ష్మణ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కృష్ణారెడ్డి లక్ష్మణ్ గౌడ్ కుమారులు ధనరాజ్, లడ్డు లను పరామర్శించి సానుభూతి ప్రకటించారు లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని వారిని అన్ని విధాల ఆదుకుంటామని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు సిద్ధిరాములు, నర్సింలు, కిషన్ గౌడ్, పవన్, శ్రీను లతోపాటు పరువు నాయకులు ఉన్నారు.

# తెలంగాణ చౌక్ లో ఘనంగా వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 25**
కరీంనగర్ తెలంగాణ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసరపు కిరణ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ హాజరై కేక్ కట్ చేశారు. సందర్భంగా రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు కార్పొరేటర్లు ముఖ్యులు, వెలిచాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాజేందర్ రావు సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. పేద



ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకెళ్లాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో రాజేందర్ రావు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేద ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత ముందు ఉండాలని పేర్కొన్నారు. రాజేందర్ రావు నీతిగా నిజాయితీగా వ్యవహరిస్తూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని అంజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రరావుకు అంజన్ కుమార్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నాయకులు ఎం రాజేందర్, వెన్నం రజిత రెడ్డి, జమాలుద్దీన్, మూల రవీందర్ రెడ్డి, ఆకుల ఉదయ్, బట్టు వరప్రసాద్,సలీముద్దీన్, దన్ను సింగ్, కుంభాల రాజు కుమార్, మాచర్ల ప్రసాద్, మీస రమాదేవి, ఆకుల నరసయ్య, జక్కని ఉమాపతి, ఎండి చాంద్, సరీళ్ల రతన్ రాజు, కోడూరి రవీందర్ గౌడ్, పోరండ్ల రమేష్, అనంతల రమేష్, ఉప్పరి రవి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, లక్ష్మణ్ రాజు,కుర్ర పోచయ్య, దీకొండ శేఖర్,పొన్నం మధు, తోవీటి సామ్రాట్,మేకల నరసయ్య, రేగొండ సందీప్, సర్వర్, సలీం, ఊకంటి రవీందర్ రెడ్డి, బషీరుద్దీన్, రాజేశ్వరరావు, సత్తినేని శ్రీకాంత్, ముక్క భాస్కర్, వాసాల రవీందర్, కరీం, ఆసిఫ్, గండి రాజేశ్వర్, గండి గణేష్ తాండ్ర శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసిని సందర్శించిన స్వతంత్ర డైరెక్టర్లు

**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 25:**
ఎన్టిపిసి ప్రాజెక్టును సంస్థ స్వతంత్ర డైరెక్టర్లు ఐదుగురు గురువారం సందర్శించారు. ఎన్టిపిసి పర్మనెంట్ టౌన్షిప్ కు చేరుకున్న స్వతంత్ర డైరెక్టర్లు అయిన టీ.అనిల్ కుమార్, డాక్టర్ జి.అనిల్ కుమార్, డాక్టర్ కె.గాయత్రిదేవి, సుశీల్ కుమార్ చౌదరిలను ఈడీ



చందన్ కుమార్ సామంత ఆహ్వానించారు. అనంతరం ఉన్నతాధికారులతో కలిసి స్వతంత్ర డైరెక్టర్లు తెలంగాణ విద్యుత్ ప్రాజెక్టు తోపాటు రామగుండం ఏడో యూనిట్ ను సందర్శించారు. అనంతరం రిజర్వాయర్ లోని ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును పరిశీలించారు. రామన్న ప్రాంతంలో అధికారులు తీసుకుంటున్న కార్యాచరణ సామర్థ్యం, భద్రత ప్రమాణాలు, పర్యావరణ అంశాలను పరిశీలించి ప్రశంసించారు.

# జోగిపేటలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి అందోల్**
క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్ట్మస్. యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారు. ఈ పండగ పర్వదిన సందర్భంగా జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఆర్సి చర్చిలో 24వ తేదీ అర్ధరాత్రి యేసు క్రీస్తు జన్మించిన రోజును పురస్కరించుకొని ఆ చర్చి ప్రాంగణంలో ఉన్న క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మరునాడు డిసెంబరు 25న క్రిస్మస్ పండుగను అందరూ ఆనందోత్సాహాల మధ్య వేడుకగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోగిపేట ఆర్సీ చర్చ్ పాస్టర్ ఫ్లొరెన్స్ మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు



జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనదని యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణారస మూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం ప్రార్థనలు చేస్తున్నారని ఆయన అన్నారు.






# అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 25**



కరీంనగర్ రేకుర్తి 18, 19వ డివిజన్లలో భారతదేశ ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి 101వ జయంతి సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్ ఆధ్వర్యంలో భూత్ అధ్యక్షులు పింగిలి ప్రతాప్ రెడ్డి, అన్నాజీ వినీత్, బండ రాకేష్, విద్యాసాగర్, గొల్లి రాజు, దుర్గం చంద్రయ్య, సంజీవరెడ్డి నిర్వహించారు. భారతదేశం మహానీయులు భారతదేశ సార్వభౌమాదికారం గొప్పదని ప్రపంచానికి చాటిచెప్పిన నేతగా, ప్రపంచం మెచ్చుకున్న నేతగా, దేశానికి సుపరిపాలన అందించిన నేత అటల్ బిహారి వాజ్పేయి ని స్మరించుకుంటూ 101వ జయంతి సందర్భంగా వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.